# స్మార్ట్ ఫోన్ తో పిల్లలలో పెరుగుతున్న నోమోఫోబియా






**అంతర్జాల ముసుగులో తప్పటడుగులు వేస్తున్న పిల్లలు**
**మనోవైజ్ఞానిక ప్రేరణ సదస్సులో తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం**

చౌటుప్పల్, (శుభోదయం న్యూస్):

ప్రపంచ మానసిక ఆరోగ్య దినం పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్య సంరక్షణ మరియు మనోవైజ్ఞానిక ప్రేరణపై అవగాహన సదస్సును శుక్రవారం చౌటుప్పల్ లోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పిల్లల చదువు పై సామాజిక మాధ్యమాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, స్మార్ట్ ఫోన్ లో స్క్రీన్ ని స్క్రోల్ చేస్తూ నియంత్రణ కోల్పోయిన పిల్లలలో నోమోఫోబియా అనే మానసిక రుగ్మత లక్షణాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం అన్నారు. ఈ సదస్సులో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ లో రీల్స్, గేమింగ్, షార్ట్స్ లో కూరుకుపోయి అసంకల్పితంగానే పిల్లలు వారి సహజ మానసిక స్థితిని కోల్పోతున్నారని. ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన పిల్లలకు స్మార్ట్ ఫోన్ అనేది ఒక రూపంలో ప్రియమైన శత్రువులా మారి అది వారి మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, సామాజిక మాధ్యమాలు, అంతర్జాల ముసుగులో పిల్లలు తప్పటడుగులు వేయకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు స్కూల్ నుండి ఇంటికి రాగానే వారి ధ్యాస ఫోన్ పై పడకుండా జాగ్రత పడాలని, శారీరక శ్రమను కలిగించే ఆటలు, వ్యాయామం, కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని గడిపేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఫోన్ చేతిలో లేకుండా కొన్ని నిమిషాలైన ఉండలేని పరిస్థితి నుండి బయటకు రావాలని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ వాడకంలో పిల్లలతో పాటు పెద్దలు కూడా నిర్దేశిత సమయం ఏర్పర్చుకోవాలని, స్క్రీన్ టైమ్ ను ఖచ్చితంగా అమలు పరచాలని డాక్టర్ ఎం.ఏ.కరీం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలలో ఏకాగ్రత మరియు జ్ఞాపక శక్తిని పెంపొందించే పలు అంశాలతో డెమోనిస్ట్రేషన్ సెషన్ ప్రయోగాత్మక పద్ధతిలో మెమొరి కాంటెస్ట్ నిర్వహించి పోటీలలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా



ప్రపంచ రికార్డ్ సృష్టించిన ప్రముఖ సీనియర్ మెజిషియన్ జాతీయ అవార్డ్ గ్రహీత రామక్రిష్ణ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు మనోవైజ్ఞానిక మానసిక వికాసంపై ప్రభావితం చేసే విధంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హై స్కూల్, రోస్ బడ్స్, వి ఆర్ కే స్కూల్, విశాల భారతి హై స్కూల్, చోటా స్కూల్, ఈ సీ విద్యాసాగర్ స్కూల్, సన్ జాన్, ఐరా గ్లోబల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్న శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):




హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగినటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా లీడ్ ఇండియా మరియు తెలంగాణ ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్ అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును అందుకున్న శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ మాకం బీచుపల్లి...!!

## తాగునీటి కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు.మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆలూరు గ్రామం పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. పాఠశాలలో సరైన నీటి సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు వచ్చి గ్రామ రహదారి పై అడ్డంగా కూర్చొని ఆందోళన చేపట్టారు. త్రాగు నీటిని ఇవ్వాలి అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు, స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించారు. పాఠశాలలో రోజూ తాగునీరు రాకపోవడం వల్ల తాగునీటి కష్టాలు, శుభ్రత సమస్యలు ఎదురవుతున్నాయని విద్యార్థులు తెలిపారు. తక్షణమే బోరు లేదా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. తాగునీటి కొరతతో విద్యార్థులు రోడ్డెక్కిన ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.!!

## సుల్తాన్ పూర్‌లో హూ వెల్ లైఫ్ సైన్సెస్ ల్యాబ్ ప్రారంభోత్సవం

పటాన్చెరు(శుభోదయం న్యూస్):



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైస్ పార్క్‌లో ఏర్పాటు చేసిన హూ వెల్ లైఫ్ సైన్సెస్ కెమిస్ట్రీ ల్యాబ్‌ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో కేటీఆర్ మాట్లాడుతూ మెడికల్ డివైస్ పార్క్ తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధికి నూతన దిశ చూపుతోంది. ప్రపంచ స్థాయి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడం గర్వకారణం. యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేష్, సూర్యనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతున్న బాలుడికి అరుదైన చికిత్స అందించిన వైద్యులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర పిల్లల ఆసుపత్రి,కంటి ఆసుపత్రి వైద్యులు మరోసారి తమ వైద్య నైపుణ్యాన్ని చాటుకున్నారు.జ్వరంతో బాధపడుతూ,ప్రమాదకరంగా ప్లేట్లెట్స్ కౌంట్ తగ్గిన గజ్వేల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రిత్విక్ నందన్ 7 సంవత్సరాల బాలుడికి అరుదైన చికిత్స చేసి ఆరోగ్యవంతుడిగా మార్చారు.తీవ్ర జ్వరంతో ఆసుపత్రిలో చేరిన బాలుడి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉండగా పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రదీప్ రావు పర్యవేక్షణలో వైద్య బృందం ప్రత్యేక చికిత్స విధానాలతో సేవలు అందించారు.వైద్యుల కృషి ఫలితంగా బాలుడి ప్లేట్లెట్స్ కౌంట్ సాధారణ స్థాయికి చేరుకుంది.ఆరోగ్యం పూర్తిగా మెరుగు పడటంతో శుక్రవారం బాలుడిని డిశ్చార్జి చేశారు.ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడికి ఉత్తమ వైద్యం అందించి ప్రాణం కాపాడిన డాక్టర్ ప్రదీప్ రావు మరియు ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్):



ఆందోల్ మండలం చింతకుంట గ్రామ సమీపంలోని బ్రిడ్జి పైనుంచి ఇంటర్ విద్యార్థి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రొల్లపాడు గ్రామానికి చెందిన రాములు కుమారుడు జగన్ (17) ఇస్నాపూర్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ చదువుతున్నాడు, జగన్ కళాశాలకు రావడంలేదని కళాశాల ప్రిన్సిపాల్ జగన్ తండ్రికి ఫోన్ చేసి చెప్పడంతో జగన్ తండ్రి రాములు మందలించాడు, మనస్థాపానికి గురైన జగన్ బ్రిడ్జి పై నుండి వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

## బెల్ షాపులు, వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీసులు

**పినపాక, నియోజకవర్గం రిపోర్టర్-కృష్ణంరాజు**
(శుభోదయం న్యూస్):




మణుగూరు అశోక్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు 50 ద్విచక్ర వాహనాలు. 4 ఆటోలు ఒక ట్రాలీ. 30 వేలవిలువ గల మద్య స్వాధీనం. బెల్ షాపులు నడిపే నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన డిఎస్పి రవీందర్ రెడ్డి.

# మంబాపూర్ గ్రామస్తులు గోవర్ధన్ రెడ్డి కి ఘన సన్మానం

గుమ్మడిదల(శుభోదయం న్యూస్):

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామస్తులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గ్రామ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం, గ్రామంలో నూతన దేవాలయాల నిర్మాణం మరియు మరమ్మతులకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో అంత్యక్రియల సహాయం, పేదవారి వివాహాలకు ఆర్థిక, పుస్తే మెట్టల సహాయం, అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అండగా ఉన్నందుకు గ్రామ పెద్దలు ఈ సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలి. ప్రజల నమ్మకం, ప్రేమే



నాకు ప్రేరణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్, గ్రామ పెద్దలు భాస్కర్ గౌడ్, సత్యనారాయణ, కే రవి, వీరయ్య, రాజు, నీరుడి శ్రీనివాస్, యాటపెద్ద భాస్కర్, ఎం శ్రీనివాస్, టి.ప్రవీణ్ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

తేదీ 18 10 2025 రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపు ఇచ్చినటువంటి బీసీ జేఏసీ పిలుపునకు అన్ని పార్టీల సంపూర్ణ మద్దతును ప్రకటించడం అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రామచంద్ర రావు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు బందులో పాల్గొని బందుకు పూర్తి సహకారాన్ని అందిస్తూ వ్యాపార సముదాయాలు కావచ్చు పాఠశాలలు కావచ్చు ఇతరత్రా సంపూర్ణంగా ఈ 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు పలకాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున తెలియజేస్తున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కుట్టిలతత్వాన్ని ఎప్పటికప్పుడు విషాన్ని కక్కుతూనే ఉంది బీసీలకు బద్ధ వ్యతిరేకైనటువంటి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు ఎప్పటికీ న్యాయం జరగదు అందుకు నిదర్శనమే తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఉన్నటువంటి బీసీ మంత్రిపై రెడ్డి సామాజిక వర్గం ఒత్తిడికి గురి చేయడమే కాకుండా అవమానానికి కూడా గురి చేయడం జరిగింది అదే విధంగా ఇంకో బీసీ మంత్రి అయినటువంటి పొన్నం ప్రభాకర్ పై కూడా దళితులను వాడుకొని బీసీలపై మాట్లాడితే ఇదే విధంగా మేము మిమ్మల్ని వంచనకు గురిచేసి మంత్రి పదవి నుండి తప్పిస్తామని చెప్పకనే చెప్పి బెదిరించడం జరుగుతుంది. ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు ఏ విధమైన న్యాయం జరగడానికి ఇప్పటికైనా ప్రజలందరూ తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి రాబోయే జూబ్లీ సెలక్షన్లు కావచ్చు స్థానిక సంస్థల ఎలక్షన్ల కూడా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి



చెప్పాల్సిన అవసరం ఉంది బీసీలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి బీసీలకు నిజమైన న్యాయం కేవలం భారతీయ జనతా పార్టీ ద్వారానే జరుగుతుంది అందుకు నిదర్శనమే కేంద్రంలో ప్రధానమంత్రి హోదాలో ఉన్నటువంటి మన ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు అదేవిధంగా అట్టడుగు వర్గానికి చెందినటువంటి ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది మూర్ము ను రాష్ట్రపతిని చేయడం జరిగింది గతంలో కూడా దళితులను రాష్ట్ర ప్రజలను చేయడం జరిగింది. ఈ పరిణామాలు అన్నిటిని గమనించి బీసీలకు న్యాయం చేయడం కేవలం భారతీయ జనతా పార్టీతోటే సాధ్యమైనంత నీ సందర్భంగా తెలియజేస్తున్నాం రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ బీసీలందరూ కూడా భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

# సికింద్రాబాద్ జిల్లా డి సి సి అధ్యక్షుడిగా ఆదం సంతోష్ కుమార్ నామినేషన్







**పరిశీలకులుగా హాజరైన సిపి జోషి, పర్ణిక రెడ్డి, దుద్దిళ్ళ శ్రీను వాస్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ ( శుభోదయం న్యూస్):

కాంగ్రెస్ కార్యకర్తల మనోభీష్టం మేరకే హైదరాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు నియామకం జరగనున్నట్లు, సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పదవి కోసం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి పిసి జోషి తో పాటు నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, దుద్దిళ్ళ శ్రీనివాస్ పరిశీలకులుగా నియమించగా వారి ఆధ్వర్యంలోనే ప్రజాభిప్రాయ సేకరణ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ లో రెండు విభాగాలుగా క్యాడర్ ను విభజించి బ్లాక్ ఏ, బి ల ద్వారా వారి నుండి అభిప్రాయాలను సేకరించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ డిసిసి అధ్యక్ష పదవి కోసం తాను సైతం నామినేషన్ దాఖలు చేసినట్లు శ్రేణులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు, నాయకులే కీలకమని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి, పార్టీని సమర్థవంతంగా నడిపే శక్తి సామర్థ్యాలు కలవారినే జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ దాడిగా సందీప్ రాజ్, బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, అమర్నాథ్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు రవి, సీతాఫల్ మండి డివిజన్ అధ్యక్షులు అభిషేక్, కె కె సి చైర్మన్ గంట రాజు సాగర్, సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి, పవన్ కుమార్, దొమ్మాటి శివకుమార్, సంతోష్ యాదవ్, ఆమెర్,చింతల రాజేందర్, చక్రధర్, భూపతి హరి, మంద ప్రభాకర్, గోకరి రమేష్, అబ్దుల్ నాజర్,కౌశిక్, కార్యకర్తలు, సికింద్రాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతల కల్పన, దొమ్మాటి నాగమణి, రామలీల, రమణి, కొమరమ్మ, లక్ష్మి, చంద్రకళ మహిళా కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):




సీబీఐటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం నిర్వహించిన మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఎయిడ్స్) విభాగం ఆధ్వర్యంలో, మూడవ సెమిస్టర్ విద్యార్థుల కోసం "డేటా అనాలిసిస్ అండ్ విజువలైజేషన్ యూజింగ్ మైక్రోసాఫ్ట్ పవర్ బి ఐ" అనే అంశంపై ఐదు రోజుల ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమం అక్టోబర్ 13 నుండి 17, 2025 వరకు విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల్లో డేటా విజువలైజేషన్, విశ్లేషణాత్మక ఆలోచన, మరియు డాష్‌బోర్డ్ నిర్మాణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. శిక్షణా సదస్సులను పాంటెక్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి శ్రీమతి ఎం. నందిని మరియు శ్రీ శివ ప్రసాద్ బోధించారు. వారు లెక్చర్లు, లైవ్ డెమోస్, మరియు ఇంటరాక్టివ్ ప్రాక్టికల్ సెషన్‌ల ద్వారా విద్యార్థులను మార్గనిర్దేశనం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం 30:70 థియరీ–ప్రాక్టికల్ నిష్పత్తితో రూపొందించబడింది, తద్వారా విద్యార్థులకు రోజువారీ ప్రాజెక్టుల ద్వారా అనుభవాత్మక విద్యను అందించింది.ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు డేటా క్లీనింగ్, మోడలింగ్, ఫంక్షన్లు, మరియు డాష్‌బోర్డ్ డిజైన్ లో ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. చివరి రోజున విద్యార్థులు నేర్చుకున్న అన్ని అంశాలను సమగ్రంగా ఉపయోగించి బిజినెస్ పెర్ఫార్మెన్స్ డాష్‌బోర్డ్ ను రూపొందించారు.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె. రాధిక సమన్వయం చేయగా, డాక్టర్ డి. ఎల్. ఎస్. రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీనివాస రావు, డాక్టర్ టి. సత్య కిరణ్మయి, డాక్టర్ షీనా మొహమ్మద్, డాక్టర్ ఎస్. శోభ రాణి, డాక్టర్ వై. స్వాతి తేజా, శ్రీ ఎస్. ఎం. నవీన్ రాజా, మరియు శ్రీమతి వి. వసుకి రోహిణి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా సహకరించారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యా పరిజ్ఞానాన్నివాస్తవ వ్యాపార అన్వయాలతో మేళవించి, విద్యార్థులకు డేటా ఆధారిత పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన విలువైన నైపుణ్యాలను అందించడంలో విజయవంతమైంది.

# కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక






**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్):

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష(డీసీసీ ప్రెసిడెంట్) ఎంపిక ప్రక్రియలో భాగంగా..శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది..ఈ సమావేశానికి విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ రాజ్ పాల్ ఖరోలా కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.."ఓట్ చోర్ – గద్దే చోడ్ " సిగ్నేచర్ క్యాంపెయిన్ :దేశంలో ఓట్ల చోరీ జరిగిందని, దొంగ ఓట్లతో గెలిచిన దేశ ప్రధాని మోడీ వెంటనే గద్దె దిగాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా"ఓట్ చోర్ – గద్దే చోడ్ " సిగ్నేచర్ క్యాంపెయిన్ (సంతకాల సేకరణ) ఏర్పాటు చేసి కార్యకర్తలు, ప్రజల సంతకాలు సేకరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. పార్టీ కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని అన్నారు.సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షుల ను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు.. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నిబద్ధత కలిగిన నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుంద న్నారు.. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.. కాంగ్రెస్ అధిష్టానం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించి నా మనమంతా కలిసి పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అబ్జర్వర్ ను కలిసిన మద్నూర్, పెద్ద కొడప్గల్,కాంగ్రెస్ నాయకులు

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కార్యక్రమంలో భాగంగా జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యే ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల ను శుక్రవారం మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అలాగే పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిశారు.అబ్జర్వర్ ను కలిసిన వారిలో మద్నూర్ మండల అధ్యక్షుడు దారస్ సాయిలు సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, హనుమాన్ మందిర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, హనుమాన్లు స్వామి గంగాధర్ పెద్ద కొడప్గల్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, శామప్ప పటేల్, సంతోష్ దేశాయ్ , కల్లూరు పండరి, మొగుల గౌడ్ , చిల్లెల్ల విట్టల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బంద్ కు ఎమ్మార్పీఎస్ మద్దతు

**కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ**

జుక్కల్ , ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లను అమ్మలు చేయాలని డిమాండ్లు ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టిన తెలంగాణ బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది 42% రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించిందని సామాజిక న్యాయం పోరాటం మద్దతుగా బందులో పాల్గొంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ జిల్లా నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జిలు మండల అధ్యక్షులు కు ఉద్యమా నమస్కారాలు తెలియజేస్తూ మద్దతు ప్రకటించాలని తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన ఘటన వట్పల్లి మండలం నాగులపల్లి శివారులో గురువారం చోటు చేసుకుంది, రాయికోడు మండలం ఇంకెపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ భార్య పుష్పలత కూతురు శ్రీవల్లితో కలిసి బైక్ పై వెళుతుండగా వట్టిపల్లి మండలం నాగులపల్లి గ్రామం వద్దకు రాగానే బైకు అదుపుతప్పింది, భార్య పుష్పలత కింద పడగానే తలకు తీవ్రగాయమైంది, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించినట్లు వైద్యులు తెలిపారు.

## గుండెపోటుతో జర్నలిస్టు మృతి

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (శుభోదయం న్యూస్):



ఓ ప్రముఖ దినపత్రికలో డెస్క్ లో ఇన్చార్జిగా పనిచేస్తున్న అనిల్ గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది, వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపారు.